భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీఐటీయూ



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా:** పత్తికొండ పట్టణంలో సిఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని ఆయన విమర్శించారు.

కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటివరకు అమల్లో ఉన్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త కోడ్లు తీసుకురావడం కార్మిక వర్గానికి అన్యాయమని అన్నారు. వెంటనే లేబర్ కోడ్లను వెనక్కి తీసుకొని పాత చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆటో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆటో కార్మిక సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

© 2026 Bharath Samachar